# "కన్నె పాటలు"

- శ్రీ రాయప్రోలు సుబ్బారావు

శ్రీ

శ్రీదేవిని పూజింతము
రారే చెలులార వేగ
శ్రీదేవిని

శుక్రవార శుభ ముఖముల
సుందరముగ అందరమును శ్రీదేవిని

పుట్టినదట పాలకడలి
చందమామ తోడపడుచు శ్రీదేవిని

రాజీవము రమ్యగృహము
రమణుడు తులసీ వనమాలి శ్రీదేవిని

ధనధాన్య రత్నకాంచన
భాగ్యంబులు తన సొత్తట శ్రీదేవిని

పసుపులోని సౌభాగ్యము
కుంకుమలో మాంగల్యము శ్రీదేవిని

ఆడుబిడ్డ కాభరణము
అఖిలజనుల కాప్తకాంక్ష

శ్రీదేవిని పూజింతము
రారే చెలులార వేగ

శ్రీ రాయప్రోలు సుబ్బారావు గారు "కన్నె పాటలు" అని ఒక అద్భుతమయిన గేయ రచన చేసారు. అందులోని పాటలు ఒకటొకటిగా మీ ముందుకు తీసుకుని రావాలి అని ఈ చిరు ప్రయత్నం.

ఎక్కడయినా తప్పులు ఉంటే సరిదిద్దమని కోరుతూ, ఈ పాటలు ఇక్కడ ప్రచురించటానికి అభ్యంతరాలు ఉన్నచో తప్పక తెలియచెయ్యమని విన్నపము. ఇలా ప్రచురించటం వల్ల కలిగిన అసౌకర్యానికి క్షమాపణలతో ఈ ప్రతి ఇక్కడి నుంచి తొలగించబడుతుంది అని విన్నవించుకుంటున్నాను.

పీటి కాపీ రైటు సంగతి నాకు తెలియదు, కానీ మన తెలుగు వారందరికీ, అడుగడుగునా అద్భుతమయిన రచనా సౌందర్యం ఉట్టిపడుతూన్న ఈ అచ్చతెనుగు పాటలు చేరువ అవ్వాలి అనే ఉద్దేశ్యంతో మొదలుపెట్టిన ఈ చిరు ప్రయత్నానికి మీ వంటి సహృదయుల నుంచి సహకారం ఉంటుంది అని ఆశిస్తూ

భవదీయుడు

వంశీ

Keywords: SrI rAyaprOlu subbarAo gAri rachanalu, rAyaprOlu subba rAo, telugu lO kanne pATalu, telugu lO pATalu, pasupu kumkuma, saubhAgyamu, SrIdEvi, pUjintumu, dhana dhAnya ratna kAncanamulu, pAlakaDali, SukravAra Subhamukha